**Kalvakuntla Kavitha**
Former Member of Parliament
16th LOK SABHA

# 8-2-316/5/H, Road No-14,
Behind Asha Hospital,
Banjara Hills, Khairatabad,
Hyderabad Telangana - 500034.
040 - 2351 1111
kavitha.telangana@gmail.com

హైదరాబాద్,
03 డిసెంబర్ 2025.

**శ్రీమతి రాణి కుమిదిని గారు,**
ఎన్నికల కమిషనర్,
తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం

**విషయము : గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి ప్రభుత్వ ధనం వినియోగించి సీఎం రేవంత్ రెడ్డి గారు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండటాన్ని నిలువరించాలని కోరుతూ...**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి.. ఇప్పటికే రెండు విడుతల ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ కూడా పూర్తయ్యింది. ఈనెల 11, 14, 17వ తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ నిర్వహించనున్న విషయమే విదితమే..

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో లబ్ది పొందాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వ ధనం వినియోగిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల తరపున ఆయన ఎన్నికల కోడ్ లేని జిల్లా కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రచార సభలు నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని ఇదివరకే తెలంగాణ జాగృతి మీ దృష్టికి తీసుకువచ్చింది. నవంబర్ 30వ తేదీన లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది.

డిసెంబర్ ఒకటో తేదీన (సోమవారం) ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల తరపున మక్తల్ లో సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల పేరుతో గ్రామీణ ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నం చేశారు. ప్రభుత్వానికి సహకరించే అభ్యర్థులనే ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలకు సూచించారు. తద్వారా తమ పార్టీ బలపరిచిన వారికే ఓట్లు వేయాలని ఓటర్లను కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల తరపున పాల్వంచలో డిసెంబర్ రెండో తేదీన (మంగళవారం) ప్రచార సభ నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి రెండు సభల్లోనూ ప్రజలను ప్రలోభ పెట్టే ప్రయత్నాలను ముఖ్యమంత్రి గారు చేశారు. ఈ రోజు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోనూ ఇలాంటి సభనే నిర్వహించబోతున్నారు. ఈ సభకు ఉమ్మడి కరీంనగర్ తో పాటు సిద్దిపేట, హన్మకొండ జిల్లాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల తరఫున సీఎం ఎన్నికల ప్రచారం చేసేలా ఆయా గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలను సీఎం సభకు తరలిస్తున్నారు. ఈనెల ఆరో తేదీ వరకు మరో మూడు జిల్లాల్లోనూ సీఎం రేవంత్ రెడ్డి గారు ఇలాంటి ప్రచార సభలనే నిర్వహించబోతున్నారు.

పట్టణ ప్రాంతాల్లో ఎన్నికల కోడ్ లేదనే పేరుతో సభలు నిర్వహిస్తూ.. పంచాయతీ ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి గ్రామీణ ప్రాంత ఓటర్లను ప్రలోభ పెడుతున్న ముఖ్యమంత్రి గారిపై నిబంధనల మేరకు చర్యలు

తీసుకోవాలని కోరుతున్నాం. మక్తల్, కొత్తగూడెం సభల్లో సర్పంచులుగా మంత్రులు, ఎమ్మెల్యేలతో సన్నిహితంగా ఉండి పనులు చేయించే వారిని గెలిపించాలని కోరుతూ ఆయన చేసిన ప్రచారానికి సంబంధించిన వీడియో క్లిప్పింగ్స్.. ముఖ్యమంత్రి గారి ప్రసంగంలో ప్రస్తావించిన అంశాలకు సంబంధించిన ట్రాన్స్ క్రిప్ట్ ను మా ఫిర్యాదుకు జత చేస్తున్నాం. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తూ ప్రభుత్వ ధనంతో ప్రచారం నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి గారి సభలను నిలువరించాలని కోరుతున్నాం.

ధన్యవాదములతో...

**కల్వకుంట్ల కవిత,**
అధ్యక్షురాలు, తెలంగాణ జాగృతి
మాజీ పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ

ఎన్ క్లోజర్స్ :

1) మక్తల్, కొత్తగూడెం సభలల్లో సీఎం రేవంత్ రెడ్డి గారు చేసిన ప్రసంగాల వీడియో క్లిప్పింగ్స్
2) సీఎం రేవంత్ రెడ్డి సర్పంచ్ అభ్యర్థులకు ఓటు వేయాలని ఓటర్లను కోరిన ట్రాన్స్ క్రిప్ట్
3) నవంబర్ 30న సీఎం ప్రచార సభలపై తెలంగాణ జాగృతి చేసిన ఫిర్యాదు కాపీ